మిర్యాలగూడ ఆర్టీసీ డిపో తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ రాజశేఖర్

మిర్యాలగూడటౌన్, జూలై12 : మిర్యాలగూడ ఆర్టీసీ డిపోను రీజినల్ మేనేజర్ రాజశేఖర్ శుక్రవారం తనిఖీ చేశారు. డిపోలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 7 డిపోల్లో 640 బస్సులను ప్రయాణికుల కోసం నడుపుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 35 శాతం మంది ప్రయాణికులు డబ్బులు చెల్లించి, 65 శాతం మంది మహాలక్ష్మి పథకంతో ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎలక్ట్రానిక్ బస్సులు రాబోతున్నట్లు తెలిపారు. నల్లగొండ రీజియన్‌లో 65 డ్రైవర్,20 కండక్టర్ పోస్టుల ఖాళీలను గుర్తించామని వివరించారు. కార్యక్రమంలో డీఎం పాల్, సీఐ భారతీబాయి, యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్

విద్యార్థులతో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్

నాంపల్లి,జూలై 12 : విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతమైన స్థితిలో ఉండాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ అన్నారు. వారం రోజులు క్రితం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన బోరు వేపించి మోటర్ ను బిగించి నీటి సౌకర్యం కల్పించడంతో పాఠశాల సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం చేసి వారికి అండగా ఉంటున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు చదువుకు సంబంధించి నోట్స్ బుక్స్, స్టేషనరీ సామగ్రి, గ్రామర్ బుక్స్, డిక్షనరీ బుక్స్, బ్యాగ్స్ అందజేశాడు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయులు మల్లికార్జున్, నక్క యుగేంధర్, సాగర్ల లింగయ్య, కంచర్ల రామకృష్ణ, మహేశ్, పిన్నంటి నరేందర్‌రెడ్డి, సప్పిడి నవీన్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్, కర్నాటి శ్రీవారి, వీరమళ్ల శ్రీకాంత్, నాంపల్లి సతీశ్, తదితరులున్నారు.

అంకిత భావంతో పనిచేసిప్పడే గుర్తింపు

ఉపాధ్యాయుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ తరి రాము, నోడల్ అధికారి శ్రీనివాస్

తిరుమలగిరి(సాగర్), జూలై 12: మండలంలోని రంగుండ్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఎంఈఓ తరి రాము, నోడల్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం శాలువాలతో, మోమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసిప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, యశోధ, జానిపాషా, రామాంజిరెడ్డి, రవీందర్, నాగమణి, భాస్కర్‌రెడ్డి, హేము, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరమణ, విజిత్, చైతన్య, రామారావు, రాజేశ్, రజిత పాల్గొన్నారు.


తిరుమలగిరి : నందాపురంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

బావితరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, జూలై 12 : బావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, సంరక్షించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం వన మహోత్సంలో భాగంగా ఎమ్మెల్యే మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయరాములు, పార్టీ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, సరిత, జితేందర్, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారి వెంట శుక్రవారం ఆమె మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేటలో 2లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకొని శ్మశాన వాటికలు, పార్కులతో పాటు రోడ్ల వెంట, వీధుల్లో అత్యధిక మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కో-అప్షన్ సభ్యులు వెంపటి సురేశ్, ఈఈ జేకేడీ ప్రసాద్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ వరుణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సీహెచ్.శివప్రసాద్, ఎఫ్ఆర్వో వసుంధర, టీఎంసీ శ్వేత, సీఓ సువర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి ఆలయంలో ఎస్ఐ సైదిరెడ్డితో కలిసి తాసీల్దార్ సురేందర్‌రెడ్డి కలిసి మొక్క నాటారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఇంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, సురేందర్, చంద్రయ్య, సీపీఐ నాయకులు రవి, సత్యం పాల్గొన్నారు.

మోతె : మండల పరిధిలోని భలూతండాలో ప్రధానోపాధ్యాయుడు ముంత శ్రీనివాస్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నగేశ్, శంకర్ నాయక్, బిచ్చు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవం

మిర్యాలగూడ : మొక్క నాటడానికి మట్టి తీస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

కట్టంగూర్: గంగమ్మ గుడి ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ

మిర్యాలగూడ, జూలై 12: పర్యావరక్షణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే ప్రాణాధారమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి ఉన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : కట్టంగూర్‌లోని గంగదేవమ్మ గుడి అవరణలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 52140 మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ కడెం రాంమోహన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొండ మల్లేపల్లిలో.. కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియ పాఠశాలలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారం అనంద్‌రెడ్డి ,ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల బ్యాటరీ దొంగల ముఠాకు రిమాండ్

- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు, పరారీలో మరో 10 మంది
- రూ .7.18 లక్షల విలువ చేసే 100 బ్యాటరీలు, ట్రాలీ ఆటో స్వాధీనం

నల్లగొండలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ సిటీ , జూలై 12: ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాటరీలను ఎత్తు కెళ్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నకిరేకల్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ గోపగాని జగన్, ఆవుల తిమ్మయ్య ,ఆవుల సంజీవ, నాగిళ్ల నాగరాజు రెండు ముఠాలుగా ఏర్పడి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాలలో బ్యాటరీలను దొంగిలించేవారు. శుక్రవారం తెల్లవారుజామున నల్లగొండ సీసీఎస్, శాలిగౌరారం పోలీసులు నకిరేకల్ నుంచి శాలిగౌరారం మీదుగా హైదరాబాద్‌కు బ్యాటరీల లోడ్ తో వెళ్తున్న ట్రాలీ ఆటో శాలిగౌరారం గ్రామ పరిధిలోని క్రాస్‌రోడ్ లో ఆపి తనిఖీ చేయడం బ్యాటరీలు లభించాయి. అనుమానం వచ్చి ఆటో డ్రైవరుతో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాటరీలు చోరీ చేసినట్లు తెలిపారు. వీరు ఇచ్చిన సమాచారం మేరకు నకిరేకల్ పట్టణంలో ముఠాలోని మరో ఇద్దరు సభ్యులను అదుపులోనికి తీసుకొని వారి ఇంటి వద్ద ఉన్న చోరీ చేసిన బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముఠా సభ్యులు గతంలో నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో చోరీ కేసులో జైలుకు వెళ్లినే వారు. అంతేకాకుండా వీరంతా సమీప బంధువులు. వీరు నల్లగొండ జిల్లా కట్టంగూరు, శాలిగౌరారం, కేతేపల్లి, నకిరేకల్, తిప్పర్తి, మాడ్గులపల్లి, సూర్యాపేట జిల్లా కేంద్రం, రూరల్ పరిధిలోని చివ్వెంల, ఆత్మకూర్(ఎస్), అర్వపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో 17 ప్రభుత్వ స్కూళ్లలో బ్యాటరీ చోరీ చేశారు. వీరి వద్ద నుంచి రూ.7.18 లక్షల విలువ చేసే 100 బ్యాటరీలు, ట్రాలీ ఆటో, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలో మరో 10 మంది పరారీలో ఉండగా ఇందులో ఆరుగురు మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. ముఠా సభ్యులను పట్టుకోవడంలో నల్లగొండ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఇన్‌స్పెక్టర్లు పి.రాజశేఖర్, కె.కొండల్ రెడ్డి,.డి. సైదులు, ఎస్ఐలు గోపి కృష్ణ, ఐలయ్య ముఠాను పట్టుకున్నట్లు చెప్పారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపినట్లు చెప్పారు.

సెల్‌టవర్ రిమోట్ యూనిట్ల దొంగకు రిమాండ్

నల్లగొండ సిటీ : ఎయిర్‌టల్ సెల్‌టవర్‌కు బింగించే రిమోట్ యూనిట్లను దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం ధీరావత్ తండాకు చెందిన ధీరావత్ నగేశ్ అదే గ్రామానికి చెందిన ధీరావత్ చిరంజీవి, ధరావత్ మురళి, పానుగోతు సుమన్, ధీరావత్ నవీన్ ముఠాగా ఏర్పాడ్డారు. వీరు కొంతకాలంగా ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాలో ఎయిర్‌టెల్ సెల్ 5జీ సిగ్నల్స్ కోసం బిగించే ఆర్ఆర్‌యూలను ఎత్తుకెళ్లి హైదరాబాద్ లోని నాంపల్లికి చెందిన మున్నాకు తక్కువ ధరకు విక్రయించే వారు. వచ్చిన డబ్బులను వారు పంచుకునేవారు. ఈ క్రమంలో గురువారం నార్కట్‌పల్లి మండలంలో చెర్వుగట్టు వద్ద ఆటోలో సామగ్రి ఎత్తుకెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,20,000 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగేశ్‌ను శుక్రవారం నార్కట్‌పల్లి వద్ద అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రూ.8 వేలు, హైదరాబాద్‌లో ప్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్ స్వాధీనం చేసుకున్నారు. ముఠా సభ్యులు ఇప్పటి వరకు రిమోట్ యూనిట్లు అమ్మగా మొత్తం రూ.30 లక్షలు రావడంతో ఆ సొమ్ములో కొంత భాగం చిరంజీవి, మురళి, సుమన్, నవీన్ తీసుకున్నారు. ఇందులో అధిక భాగం నగేశ్ తీసుకోగా అతడు రూ.13,36,000 లక్షలు వెచ్చించి రంగారెడ్డి జిల్లా మల్లాపూర్‌లో ప్లాట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిపారు. నగేశ్ గతంలో సెల్ ఫోన్ టవర్లలో పని చేసిన అనుభవంతో చోరీలకు పాల్పడే వారన్నారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ అంతిరెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్‌గిరి, మధు, గిరిబాబు, శ్రీను డీఎస్పీ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, జూలై 12: నిడమనూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా నిడమనూరు, శాఖాపురం, పార్వతీపురం, బంకాపురం,వెనిగండ్ల, మార్లగడ్డ క్యాంప్, రాజన్నగూడెం, నర్సింహులగూడెం గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కారు అదుపు తప్పి వ్యక్తి దుర్మరణం

వెంకన్న(ఫైల్)

నకిరేకల్, జూలై 12 : కారు అదుపు తప్పి గుంతలోకి దూసుకెళ్లడంతో వ్యక్తి మృతి చెందాడు. ఘటన శుక్రవారం తెల్లవారుజామున మండలంలో జరిగింది. ఎస్ఐ గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం...నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన ఆడెపు వెంకన్న(49) వెస్టిజ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రోజువారి పనుల్లో భాగంగా హైవేపై చందంపల్లి నుంచి నెల్లిబండ వైపు కారు నడుపుకుంటూ వెళ్తున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున అదుపు తప్పి గుంతలోకి దూసుకెళ్లడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. కారు ప్రమాదానికి గురైన విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు తెలియజేశారు. ఎస్ఐ ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య గురువమ్మ, నలుగురు కూతుళ్లు ఉన్నారు. వెంకన్న భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యూనిఫామ్ పంపిణీ

చిట్యాల, జూలై 12 : మండలంలోని పిట్టంపల్లి, పేరెపల్లి, బొంగోని చెరువు గ్రామాల్లో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఓ ప్రైవేటు కెమికల్ కంపెనీ సహకారంతో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్, విద్యాసామగ్రి శుక్రవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా పిట్టంపల్లి పాఠశాల హెచ్ఎం పంతంగి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ సంస్థ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు సులోచన, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల తనిఖీ

చిట్యాల: పీహెచ్‌సీలో సీహెచ్ఓను ప్రశ్నిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

చిట్యాల, జూలై 12 : చిట్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను, వ్యాక్సిన్ స్టోరేజీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పేషెంట్ల గదిని పరిశీలించి పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల గదికి అనుబంధంగా ఉన్న వాష్ రూం శుభ్రంగా లేకపోవడం, బ్లీచింగ్ ఉపయోగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ వేస్టేజిని నిబంధనల ప్రకారం డిస్పోజ్ చేయాలని సూచించారు. సీహెచ్ఓను గ్రామాల్లో గర్భిణుల వివరాలు ఎలా సేకరిస్తున్నారని పలు రకాల ప్రశ్నలు వేశారు. పురుషుల పేషెంట్ల గదిలో మంచాలు లేకపోవడం పట్ల వైద్యాధికారి సయ్యద్ అజార్ అహ్మద్‌ను ప్రశ్నించారు. పేషెంట్లు వస్తే ఎక్కడ ఉంచుతారని ప్రశ్నించారు. రాబీస్, చిన్న పిల్లల వ్యాక్సిన్ పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సత్య నరేశ్, సీహెచ్ఓ శ్రీనివాస్ చక్రవర్తి, సూపర్‌వైజర్ నర్సమ్మ, మున్సిపల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేకాధికారి టి. నాగిరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. విధులలోకి హాజరైన ఉద్యోగుల పట్టికను పరిశీలించారు. రోగుల స్థితిగతులపై ఆరా తీశారు. గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యలయాన్ని సందర్శించి ప్రజావాణి, ప్రజాపాలన, వన మహోత్సవం పై పంచాయితీ కార్యదర్శులకు, ఇతర అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, ఎంపీఓ సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్, అధికారులు పాల్గొన్నారు.

యువతి మృతికి కారణమైన నిందితులకు రిమాండ్

వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, జూలై 12 : ప్రేమ పేరుతో వేధించి యువతి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగూడేనికి చెందిన కొత్త కల్యాణిని అదే గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధు ప్రేమ పేరుతో వేధించారు. దాంతో వేధింపులు తాళ లేక ఈనెల 6న కల్యాణి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 9న మృతిచెందింది. 8న కల్యాణి నుంచి వాంగ్మూలాన్ని స్వీకరించారు. ఆత్మహత్యకు శివ, మధు కారణమని పోలీసులకు కల్యాణి వాంగ్మూలంలో తెలిపింది. ఎస్పీ ఆదేశాల మేరకు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో మాడ్గులపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి నుంచి రెండు ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, మాడ్గులపల్లి ఎస్ఐ శోభన్‌బాబు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మాడ్గులపల్లి : కొత్త కల్యాణి మృతికి కారణమైన నిందితులిద్దరిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కల్యాణి కుటుంబసభ్యులను పరామర్శించి మాట్లాడారు. కల్యాణి మృతికి కారణమైన శివ, మధులను ప్రభుత్వం శిక్షించడంతో పాటు మృతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పాదూరి గోవర్ధని, రొండి శ్రీనివాస్, నాయకులు తుమ్మల పద్మ, తంగెళ్ల నాగమణి పాల్గొన్నారు.

ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి సన్మానం

ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సీఐ కొండల్‌రావు, పోలీసు సిబ్బంది

రాజాపేట, జూలై 12 : సికింద్రాబాద్ కుశాయిగూడకు బదిలీపై వెళ్లిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని శుక్రవారం పోలీస్ సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా కొత్తగా విధుల్లో చేరిన ఎస్ఐ ఉపేందర్‌యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్‌రావు, ఏఎస్ఐ ప్రకాశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి : లక్ష్మి

నేరేడుచర్ల, జూలై 12 : ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కల్యాణలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పీఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. స్థానిక పీఓడబ్ల్యూ సంఘం మహిళా నాయకులతో కలిసి శుక్రవారం ఆమె మండల కేంద్రంలో మాట్లాడారు. పీఓడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి పావని, కోశాధికారి శ్యామల, సత్తెమ్మ, మౌలాబి ఉన్నారు.

లక్ష్మీ నరసింహమూర్తికి ఘననివాళి

మఠంపల్లి, జూలై 12 : మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు సోమయాజుల లక్ష్మీనరసింహమూర్తి 15 రోజుల క్రితం మృతి చెందగా స్థానిక వీఆర్ఎల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సంతాపసభ నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గీత కార్మికుడి కుటుంబానికి బియ్యం అందజేత

భువనగిరి కలెక్టరేట్, జూలై 12 : విద్యుత్ షాక్‌తో మృతిచెందిన ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు వద్ది శంకరయ్య కుటుంబానికి కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములుగౌడ్ మాట్లాడుతూ శంకరయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పాండాల మైసయ్యగౌడ్, నాయకులు కొండ మల్లేశ్, సత్యనారాయణ, సోములు, అశోక్, నందు, లింగమయ్య, కృష్ణ, మల్లేశ్, స్వామి, నర్సింగ్‌రావు, బాలు, నరసింహ, పాండు, క్రాంతి పాల్గొన్నారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్ అప్పగింత

యాదగిరిగుట్ట, జూలై 12 : చోరికి గురైన సెల్‌ఫోన్‌ను కొండపైన ఎస్సీఎఫ్ సిబ్బంది తిరిగి భక్తులకు అప్పగించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు కొండపైకి వచ్చారు. అతని కూతురు జయకస్తూరికి చెందిన ఐ ఫోన్ కొండపైన బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి అపహరించగా.. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయ ఎస్సీఎఫ్ సిబ్బంది రామకృష్ణ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను పరిశీలించి ఫోన్ అపహరించిన వ్యక్తిని గంటలోపే గుర్తించి అతడిని పోలీసులకు అప్పగించారు. బాధితులకు మొబైల్‌ను ఇచ్చారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

సూర్యాపేట టౌన్, జూలై 12 : జిల్లా కేంద్రంలోని కుసుమవారిగూడెం చౌరస్తాలో శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం కల్వెలపాలెం గ్రామానికి చెందిన వెంకన్న ట్రాక్టర్ రిపేర్ ఉండడంతో చేయించడానికి సూర్యాపేటకు బయల్దేరాడు. నాగళ్లతో ఉన్న ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తుండగా కుసుమవారిగూడెం సమీపంలోకి రాగానే రోడ్డుపై ఉన్న గుంతలోకి దిగి అదుపుతప్పి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ మీద పడడంతో వెంకన్న అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి...

ఆత్మకూర్.ఎస్, జూలై 12 : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిడమర్తి ఎల్లయ్య(68) ఇంటి నుంచి గేదెను మేపడానికి తీస